నమస్తే ఎఫెక్ట్

దస్తగిరిపల్లెకు కరెంట్ స్తంభాలు

విద్యుత్ తీగలనుచేస్తున్న సిబ్బంది

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్22: 'దస్తగిరి పల్లెను భయపెడుతున్న విద్యుత్ తీగలు' శీర్షికన 'నమస్తే తెలంగాణ'లో సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పెద్దబొంకూర్-దస్తగిరి పల్లి గ్రామాల మధ్య విద్యుత్ తీగలు వేలాడుతుండడంతో రైతులు గ్రామస్తులు వాటికి కర్రలు పాతారు. విద్యుత్ అధికారుల వైఖరిపై నిరసన తెలిపారు. 'నమస్తే' లో ప్రచురిత మైన కథనానికి స్పందించిన అధికారులుగ్రామంలో స్తంభాలను పాతించారు. తీగలను సరి చేశారు. రైతులు, ప్రయాణికులు, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకున్నారు.

పుష్కర ఘాట్ క్లీన్

కోల్‌సిటీ, ఏప్రిల్ 22: గోదావరిఖని శివారు గోదావరి పుష్కర ఘాట్ వద్ద పేరుకుపోయిన చెత్త, చెదారాన్ని పూర్తిగా తొలగించారు. నమస్తే తెలంగాణ దినపత్రికలో 'గోదావరి..పట్టించుకునే వారేరి..' శీర్షికన ప్రచురితమైన కథనానికి రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ స్పందించారు. వెంటనే కార్పొరేషన్ పారిశుధ్య విభాగం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సిబ్బంది పుష్కర ఘాట్ వద్ద చెత్తను తొలగించి పూర్తిగా శుభ్రం చేశారు. ఈ పనులను ఎప్పటికప్పుడు కమిషనర్ పర్యవేక్షించారు. పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం చేయొద్దని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. నదికి వచ్చిన భక్తులు శుభ్రతను చూసి హర్షం వ్యక్తం చేశారు.

పర్యావరణాన్ని కాపాడుకోవాలి

గోదావరిఖని : మాట్లాడుతున్న జీఎం శ్రీనివాస్

గోదావరిఖని, ఏప్రిల్ 22: పర్యావరణాన్ని కాపాడుకునే ప్రతి ఒక్కరిపై ఉందని సింగరేణి అధికారులు పేర్కొన్నారు. సింగరేణి గనులపై సోమవారం పర్యావరణ దినోత్సవం నిర్వహించారు. ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్‌మెంట్‌లో భాగంగా జీఎం చింతల శ్రీనివాస్ పర్యావరణ ప్రతిజ్ఞ చేయించారు. జూన్ 5 వరకు ప్రతి రోజు పర్యావరణ దినోత్సవం నిర్వహిస్తామని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు సింగరేణి సంసథ పాటు పడుతుందన్నారు. ఈ సందర్భంగా సిబ్బందికి బట్ట సంచులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పర్సనల్ ఏజీఎం లక్ష్మీనారాయణ, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, సేఫ్టీ అధికారి బైద్య, ఏజీఎం ఆంజనేయులు, పీఎం కిరణ్‌బాబు, డీజీఎం ధనలక్ష్మీ బాయి, డీజీఎంఆడిట్ రాజం, ఎస్టేట్ మేనేజర్ బాల సుబ్రహ్మణ్యం, పర్చేస్ అధికారి శ్రీనివాస్, ఫారెస్టు అధికారి అభిలాష్, ఐటీ మేనేజర్ రాజేశ్, సీనియర్ పీవో హనుమంత రావు, వీరారెడ్డి తదితరులున్నారు.

ఆర్జీ-3లో..

రామగిరి, ఏప్రిల్ 22: పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి అనుసంధానంతో మిషన్ లైఫ్ స్టైల్‌పై అవగాహన, ఈవెంట్స్ తదితర కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఆర్జీ-3 జీఎం కార్యాలయం వద్ద ఏపీఏ జీఎం సుధాకర్ రావు ప్రతిజ్ఞ చేయించారు. కాలుష్య నివారణ కోసం కావల్సిన చర్యలు చేపట్టాలని, అవసరం పన్నంత వరకే విద్యుత్ ఉపయోగించుకోవాలన్నారు. ఫైనాన్స్ ఏజీఎం శ్రీనివాసులు, డీజీఎం రాజారెడ్డి, కర్ణ, చంద్రశేఖర్, పీఎం ముప్పిడి రవీందర్ రెడ్డి, అధికారులు సుధాకర్, నాగేశ్వరరావు, ఐలయ్య ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

కొనుగోలు కేంద్రంలో రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

పెద్దపల్లి, ఏప్రిల్22: ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డులలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాణ్యత ప్రమాణాల ప్రకారం తేమ శాతం వచ్చిన తర్వాత ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంట వెంటనే మిల్లులకు తరలించాలని, మిల్లుల వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత పెట్ట వద్దని స్పష్టం చేశారు. సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. అకాల వర్షాల దృష్ట్యా ధ్యాం తడవకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నాలుగో రోజు నామినేషన్ల వెల్లువ

పెద్దపల్లి, ఏప్రిల్22(నమస్తే తెలంగాణ) : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నాలుగో రోజైన సోమవారం కరీంనగర్, పెద్దపల్లిలో నామినేషన్లు వెల్లువెత్తాయి. కరీంనగర్‌లో 13 మంది 17 సెట్లు, పెద్దపల్లిలో 14 మంది నామినేషన్లు వేశారు. పెద్దపల్లిలో స్వతంత్ర అభ్యర్థులుగా దుర్గం సమ్మయ్య, అక్కపాక తిరుపతి (రెండో సెట్), ఆర్నకొండ రాజు, గడ్డం మారుతి, రాముల కార్తీక్, జుమ్మిడి గోపాల్, అంబాల మహేందర్, జనగామ నరేశ్, ముల్కల్ల రాజేంద్ర ప్రసాద్, జాడి ప్రేమ్ సాగర్ (రెండో సెట్), దాగం సుధారాణి , గద్దల వినయ్ కుమార్, బొట్ల చంద్రయ్య, ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థిగా మంద రమేశ్ తమ నామినేషన్ పత్రాలను అందజేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. ఇక్కడ ఇప్పటి వరకు 25 మంది అభ్యర్థులు 31 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారని వెల్లడించారు.

పురస్కారాలు బాధ్యతను పెంచుతాయి

కోల్‌సిటీ, ఏప్రిల్ 22: పురస్కారాలు బాధ్యతను పెంచుతాయని ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ అన్నారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పలువురికి జాతీయ స్థాయి ఉగాది పురస్కారాలను ప్రదానం చేశారు. యైటింక్లయిన్ కాలనీకి చెందిన పుప్పాల సంహితకు కళారంగంలో జాతీయ వెలుగు పురస్కారాన్ని జీఎం అందజేశారు. సంహిత అతి చిన్న వయసులో రెండు తెలుగు రాష్ట్రాల్లో 750 కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇవ్వడం అభినందనీయమన్నారు. తల్లిదండ్రులు చిన్నప్పటి నుంచే పిల్లలకు శాస్త్రీయ విద్య పట్ల ప్రోత్సహించాలన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు సురభి శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు పెద్దంపేట శంకర్, పలువురు పాల్గొన్నారు.

మేజిక్ రాజాకు అవార్డు

కోల్‌సిటీ,ఏప్రిల్ 22: ప్రముఖ కళాకారుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి మేజిక్ రాజాకు సకల కళా ప్రవీణ అవార్డు లభించింది. శ్రీ క్రోధి నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ సోమవారం దుర్గానగర్‌లోని ప్రైవేటు ఫంక్షన్ హాలులో నిర్వహించిన జాతీయ స్థాయి ఉగాది పురస్కారాలు-2024ను సింగరేణి జీఎం చింతల శ్రీనివాస్, నక్షత్ర డెవలపర్స్ చైర్మన్లు కంపటి అనిల్, రాజు, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రాజేందర్, సంస్థ గౌరవాధ్యక్షుడు పెద్దంపేట శంకర్, వెలుగు సంస్థ బాధ్యులు సురభి శ్రీధర్, కిషన్ రావు అవార్డును అందజేసి అభినందించారు. మేజిక్, మిమిక్రీ, వెంట్రిలాక్విజం, యాంకరింగ్‌తో పాటు పలు కళల్లో నిష్ణాతుడైన రాజాను ఈ అవార్డుతో సత్కరించడంపై స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, కళాకారుల సంక్షేమ సంఘం, యూట్యూబర్స్ అసోసియేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

కూలీలకు ఇబ్బందులు రానివ్వద్దు

ముత్తారం, ఏప్రిల్ 22: ఉపాధి హామీ కూలీలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టాలని డీఆర్డీవో రవీందర్ రాథోడ్ సూచించారు. మచ్చుపేట శివారులో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. పని ప్రదేశాల్లో ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. వేసవిలో కూలీలకు ఇబ్బందులు కలకుండా ముందస్తుగా కవర్ టెంట్లతోపాటు ఫస్ట్ ఎయిడ్ కిట్టు అందుబాటులో ఉంచాలన్నారు. ఎండ తీవ్రతకు కూలీలకు ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా కూలీలు ఉదయం 6 నుంచి 11 గంటల వరకు పనులు చేపట్టాలని సూచించారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో మంజూరైన పనులను ప్రారంభించారు. వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఇక్కడ ఏపీడీలు అమృత్ కుమార్, సత్య నారాయణ, డీపీఎం రవి, ఎంపీడీవో లలిత, ఏపీవో దయామణి, ఏపీఎం దొమ్మటి పద్మ, ఈసీ, హార్టికల్చర్ సూపర్‌వైజర్ మధుకర్, టెక్నికల్ అసిస్టెంట్ అంజయ్య, సీసీ తిరుపతి, పంచాయతీ కార్యదర్శి సంధ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

అంగన్ వాడీ కేంద్రాల్లో ఈసీసీఈ డే

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్22: స్త్రీ, శిశు సంక్షేమశాఖ ప్రాజెక్టు పరిధిలోని అంగన్ వాడీ కేంద్రాల్లో ఈసీసీఈ డే ఘనంగా నిర్వహించారు. అంగన్ వాడీ కేంద్రాల్లో ఎల్‌కేజీ, యూకేజీ పూర్తి చేసుకుని ఒకటో తరగతిలోకి అడుగిడుతున్న విద్యార్థులకు ఈసీసీఈ కార్యక్రమంలో భాగంగా గ్రాడ్యుయేషన్ డే వేళ సర్టిఫికెట్లను సీడీపీవో కవిత అందించారు. కార్యక్రమంలో ఏసీడీపీవో సంపత్ కుమారి, స్కూల్ హెచ్ఎం మంజుల, సూపర్‌వైజర్స్ పుష్పవతి, ప్రేమలత, అంగన్‌వాడీ టీచర్స్ రేణుక, రమాదేవి, సుజాత, శ్రీదేవి, పిల్లల తల్లులు, అంగన్ వాడీ టీచర్‌లు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

గోదావరిఖని, ఏప్రిల్ 22: బీజేపీ మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామని సీపీఐఎంఎల్ జిల్లా కార్యదర్శి కే రాజన్న పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లెనిన్ 154వ జయంతి, సీపీఐఎంఎల్ 55వ ఆవిర్భావ సభను ఘనంగా నిర్వహించారు. ఎర్రజెండా ఎగురవేసి అమరులకు నివాళులర్పించారు. దేశానికి బీజేపీ ప్రభుత్వం ప్రమాదకర మన్నారు. కార్యకమంలో నాయకులు ఇ.నరేశ్, చిలుక శంకర్, జ్యోతి, దుర్గయ్య, బుచ్చయ్య, కొంరయ్య, రవికుమార్, రాజేశం, మొండయ్య, రాజన్న, సాంబయ్య, వెంకన్న, శ్రీకాంత్ తదితరులున్నారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్22: వయోజనులు ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ జాహెద్‌పాషా కోరారు. ఓటు హక్కు ప్రాముఖ్యత పై వెన్నంపల్లి లో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని, ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా ఓటు వేయాలని కోరారు. ఇక్కడ రేవెన్యూ సిబ్బంది, బీఎల్‌వో లు, ఆయా శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

ముత్తారం, ఏప్రిల్ 22: మండల కేంద్రానికి చెందిన సముద్రాల కోమలత ఇటీవల చనిపోయింది. ఆమె భర్త రాజ్ కుమార్ పదో తరగతి మిత్రులు దశదిన కార్యక్రమం రోజున రూ.12 500 సాయం అందించారు. ఇక్కడ మిత్రులు అనిత, రజిత, కమలాకర్, దేవేందర్ రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

గాలి బీభత్సం.. పడిపోయిన గ్యాడర్లు

పడిపోయిన గ్యాడర్లు

ముత్తారం, ఏప్రిల్ 22: మండలంలోని ఓడేడ్ మానేరు పై రెండు జిల్లాలను కలుపుతూ నిర్మిస్తున్న బ్రిడ్జి పై ఉన్న గ్యాడర్లు గాలి బీభత్సానికి పడిపోయాయి. సోమవారం రాత్రి 10:30 గంటలకు గాలి వీయడంతో పై నున్న గ్యాడర్లు ఒదానివెంట ఒకటి మొత్తం మూడు కిందపడిపోయాయి. మానేరులో వాహనాలు వెళ్లేందుకు తాత్కాలిక మట్టి రోడ్డు నిర్మించారు. ఆ గ్యాడర్లు ఆ మట్టి రోడ్డుపై పడడంతో ఆ సమయంలో ఎలాంటి వాహనాలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గ్యాడర్లకు ఎలాంటి సపోర్ట్ లేకపోవడంతో ఈ ప్రమాదం సంభవించిందని స్థానికులు తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

కాలిపోయిన ఇల్లు

ధర్మారం,ఏప్రిల్22: నంది మేడారం గ్రామంలో మ్యాడారం సత్తయ్యకు చెందిన ఇల్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఇల్లు పూర్తిగా మంటల్లో కాలిపోయింది. సుమారు రూ.4 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లింది. బాధితుడు సత్తయ్య, గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ సంభవించి మంటలు లేచాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. స్థానికుల సమాచారంతో పెద్దపల్లి అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. కాగా అప్పటికే ఇల్లు పూర్తిగా కాలి పోయింది. ఇంట్లో నాలుగు క్వింటాళ్ల వడ్లు, మందు బస్తాలు, బియ్యం, వంట సామగ్రి కాలి పోయాయని, అగ్ని ప్రమాదంలో ఇంటి టేకు దూలాలు మొత్తం అగ్ని ఆహుతైనట్లు తెలిపారు. సుమారు రూ.4 లక్షల ఆస్తినష్టం వాటిల్లిందని బాధితుడు సత్తయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పంట నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్22: పంటలు నష్టపోయిన రైతులను ఆదుకొని, గిట్టుబాటు ధర కల్పించాలని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పిందని, అధికారంలోకి వచ్చిన తరువాత మాట మార్చిందని మండిపడ్డారు. ఇంత వరకు రైతులకు రుణమాఫీ చేయలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు రుణమాఫీతో పాటు, బోనస్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదే కేంద్రంలో తూకం సకాలంలో వేయాలన్నారు. లోక సభ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు మాదాసి రాంచంద్రం, కుమ్మరికుంట కుమార్, సంపత్, అరుణ, లక్ష్మి, దాసరి రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు.

చికెన్.. మస్త్ పిరం

- మార్కెట్‌లో కిలో రూ.300

కోల్‌సిటీ, ఏప్రిల్ 22: కోడి మాంసం ధర కొండెక్కింది. సోమవారం గోదావరిఖని మార్కెట్‌లో కిలో చికెన్ రూ.300లు పలికింది. వేసవిలో సాధారణంగా చికెన్ ధరలు ఎప్పుడైనా తగ్గుముఖం పట్టడం సాధారణం. కానీ ఈసారి ఎండ తీవ్రత అధికంగా ఉండడం, హైదరాబాద్ నుంచి కోళ్ల దిగుమతి రోజు రోజుకూ తగ్గుముఖం పట్టడంతో చికెన్ రేటు అమాంతం పెరిగిందని వ్యాపారులు పేర్కొంటున్నారు. నిన్న,మొన్నటి దాకా కిలో చికెన్ రూ.240 ఉండేది. సోమవారం ఒక్కసారిగా రూ.300లకు ఎగబాకింది. ఒకవైపు ఇతర రాష్ట్రాలలో కోళ్ల నుంచి బర్డ్ ఫ్లూ వ్యాధి వ్యాపిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నా... ఇక్కడ చికెన్ ధరలు రోజు రోజుకు పెరగడం గమనార్హం.

మావోయిస్టులు చట్టబద్ధంగా పోరాడాలి

పోస్టర్లు విడుదల చేస్తున్న రామగుండం సీపీ శ్రీనివాస్, అధికారులు

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 22: మావోయిస్టులు అడవిని వీడి, ప్రజా జీవనంలోకి వచ్చి సమస్యలపై చట్టబద్ధంగా పోరాడాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పిలుపునిచ్చారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ పోస్టర్లు, కరపత్రాలు విడుదల చేశారు. మావోయిస్టులు అజ్ఞాతం వీడి, ప్రజల మధ్యలో ఉండి పోరాడాలన్నారు. పోస్టర్లలో ఉన్న మావోయిస్టుల ఆచూకీ తెలిసిన వారు సమాచారం అందిస్తే నగదు బహుమతి అందించనున్నట్లు తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఫోన్ నెంబర్ 08728 271333, పెద్దపల్లి డీసీపీ 87126 56 502, మంచిర్యాల డీసీపీ 8712656503,ఎస్ ఐబీ 8712656596లలో సంప్రదించాలని సూచించారు.

ఎన్టీపీసీలో పర్యావరణ పరిరక్షణ ర్యాలీ

ఎన్టీపీసీలో ప్లకార్డులతో విశ్వభారతి విద్యాసంస్థల విద్యార్థుల ప్రదర్శన

జ్యోతినగర్, ఏప్రిల్ 22: ప్రపంచ ధరిత్రి దినోత్సవం సందర్భంగా శ్రీ త్రిదండి జగద్నాచార్యులు, త్రిదండి శ్రీమన్నారనాయణ రామానుజ చినజీయర్ స్వామి ఆదేశాల మేరకు సోమవారం ఎన్టీపీసీ వికాస తరంగిణి శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ ర్యాలీ చేపట్టారు. స్థానిక విశ్వభారతి విద్యాసంస్థల యాజమాన్యంతో సంయుక్తగా వికాస తరంగిణి కార్యకర్తలు ఎన్టీపీసీ భీమునిపట్నం చిలుకలయ్యగుడిలోని ఉమామహేశ్వర సీతారమచంద్ర స్వామి ఆలయం నుంచి ఎన్టీపీసీ మేడిపల్లి సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ధరిత్రి దినోత్సవం గురించి వివరించారు. భూమాతకు కాలుష్య కోరల్లోంచి విముక్తి కల్పించాలని పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు చెప్యాల కేశవరావు, కృష్ణమనేని సత్యనారాయణరావు, వికాస తరంగిణి బాధ్యులు కిలిపాక శ్రీధర్, పుల్లూరి దీపిక, చెప్యాల అంజలి, చెప్యాల శ్రీపతిరావు, వాల రాజ్యం, వాల శారద, విశ్వభారతి విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్ ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా నా యొక్క కైయింట్లు అయినా శ్రీ కుంట కొమరయ్య తండ్రి బాలయ్య మరియు కుంట లక్ష్మీరాజం తండ్రి బాలయ్య (late) వారి వారసులు కుంట లక్ష్మి కుంట కుమార్, కుంట సంపత్, అరుణ, సుమలత గార్లకు వారసత్వముగా సంక్రమించిన భూమి సర్వే నంబర్ 9/A adm Ac. 0.30 gts గుంటలు, పన్నూరు గ్రామము, రామగిరి మండలం, పెద్దపల్లి జిల్లా విషయం లో నా యొక్క కైయింట్లు మరియు గంధం సత్యనారాయణ మరియు ఆతని అనువెరులకు ఇట్టి భూమి విషయమై నా యొక్క కైయింట్లు గౌరవ సీనియర్ సివిల్ జెడ్జ్ కోర్టు మంథని నందు O.S No. 16 of 2010 దావా ఫైల్ చేయడం అయినది అట్టి దావా గౌరవ సీనియర్ సివిల్ జెడ్జ్ కోర్టు మంథని వారు ఇచ్చిన ఉత్తర్వులపై నా యొక్క కైయింట్లు జిల్లా కోర్టు గోదావరిఖని నందు అప్పీల్స్ ఫైల్ చేయడం జరిగినది. (Unregistered I.A No. 431/2019) ఇట్టి అపీల్ కేసు జిల్లా కోర్టు విచారణలో ఉన్నది. ఇట్టి విషయము తెలిసి సదరు గంధం సత్యనారాయణ మరియు ఆతని అనువెరులు కొందరి వ్యక్తులతో కుమ్మక్కై నా యొక్క కైయింట్లు యొక్క భూమిని కొన్ని తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి ఇతరులకు అమ్మడానికి ప్రయత్నించుచున్నారని మా కైయింట్ల దృష్టికి వచ్చినది. ఇట్టి సర్వే నెంబర్ లోని భూమి ని నా కైయింట్లు అనుమతి లేకుండా మోసపూరితంగా తప్పుడు రిజిస్ట్రేషన్ చేయడానికి ప్రయత్నము జరుగుచున్నది. ఇట్టి భూమి విషయమై కోర్టులో దావా పరిశీలనలో ఉండగా ఇట్టి వ్యక్తులు లేదా ఇతరులు ఎవరైనా సదరు భూమిని అమ్మడానికి గాని కొనడానికి గాని ప్రయత్నిస్తుచున్నారని నా కైయింట్లు దృష్టికి వచ్చినది.కావున కోర్టు విచారణలో ఉండగా నా కైయింట్ల అనుమతి లేకుండా సదరు ఆస్తి పైన ఎవరైనా ఎటువంటి లావాదేవీలు చేసినవో అవి పట్టలేత్మా చెల్లవు మరియు వారు తదుపరి నా కైయింట్లు పట్టలేత్మా తీసుకొనబోవు చర్యలకు బాధ్యులు కాగలరని ఈ ప్రకటన ద్వారా హెచ్చరించడం అయినది.

ఇట్లు: Sd/- **K.V.L.N.HARI BABU & B. ANJANEYULU,** Advocates, Manthini, Cell: 9014222255

ఓడేడ్‌లో ఓటు హక్కుపై అవగాహన

ముత్తారం, ఏప్రిల్ 22: మండలంలోని ఓడేడ్ గ్రామంలో ఓటు హక్కు ప్రాముఖ్యత పైన తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం సభ్యులు సోమవారం అవగాహన కల్పించారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, పరిసరాల శుభ్రత , భేటీ బచావో భేటీ పడావో పైన తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారులు తమ ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. ఇక్కడ కళాకారులు జనగామ రాజనర్సు, ఈదునూరి పద్మ, బుర్ర శంకర్ గౌడ్, కోండ్ర వెంకన్న గౌడ్, సలేంద్ర రాజన్న, రమ, దీకొండ శ్రావణ్, కన్నూరి రేణుక తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లి : గ్రాడ్యుయేషన్ డేలో న్యూ బ్రిలియంట్ స్కూల్ చిన్నారులు

రామగిరి : గ్రాడ్యుయేషన్ డేలో ప్రగతి హైస్కూల్ చిన్నారులు

పాఠశాలల్లో గ్రాడ్యుయేషన్ వేడుకలు

జూలపల్లి, ఏప్రిల్ 22 : మండల కేంద్రంలోని 'న్యూ బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో సోమవారం గ్రాడ్యుయేషన్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా యూకేజీ విద్యార్థులను ప్రత్యేక వేషధారణలతో అలంకరించి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. చిన్నారులకు గ్రాడ్యుయేషన్ ప్రాముఖ్యతను వివరించారు. ఇక్కడ కరస్పాండెంట్ కొండ సత్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రామగిరి, ఏప్రిల్ 22: మండల కేంద్రంలోని సెంటినరీకాలనీలో గల ప్రగతి హై స్కూల్‌లో గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. కార్యక్రమంలో నాగరాజుకుమారి, కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి, ఇన్‌ఛార్జి రాము, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తల్లిదండ్రులకు బాలిక అప్పగింత

జ్యోతినగర్(రామగుండం), ఏప్రిల్ 22: రామగుండం రైల్వేస్టేషన్ లో అనుమానాస్పదంగా కనిపించిన ఓ బాలికను గుర్తించిన రామ గుండం ఆర్‌పీఎఫ్ సీఐ బుర్ర సురేశ్‌గౌడ్ సోమవారం బాలిక తల్లిదండ్రులకు అప్పగించినట్లు తెలిపారు. వివరాలిలా ఉన్నాయి. ఆదివారం రామగుండం రైల్వేస్టేషన్‌లో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా రెండో ప్లాంటు ఫారంలో బాలిక అనుమానాస్పదంగా కనిపించింది. వెంటనే అక్కున చేర్చుకున్న సీఐ బాలిక సంరక్షణ కోసం పెద్దపల్లి చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్‌కు సతీశ్‌కు సమాచారం ఇచ్చారు. బాలికను సంరక్షణ కేంద్రానికి తీసుకెళ్లా వివరాలు సేకరించారు. జమ్మికుంటకు చెందిన బాలిక గా గుర్తించారు. ఇంట్లో ఎవరికి తెలియకుండా రైలులో రామ గుండం రైల్వేస్టేషన్‌కు చేరుకున్నట్లు గుర్తించి జమ్మికుంటలోని వారి తల్లిదండ్రులకు అప్పగించినట్లు సీఐ వివరించారు.

108 సిబ్బందికి అవార్డు

మంథని, ఏప్రిల్ 22: 108 విభాగంలో మంథనిలో విధులు నిర్వహిస్తున్న ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వంశీధర్‌రెడ్డి, పైలట్ హబీబ్ రాష్ట్ర స్థాయి అత్యుత్తమ అత్యవసర వైద్య సేవ అవార్డులను అందుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని 108 ఎమర్జెన్సీ సర్వీసెస్ హెడ్ ఆఫీస్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర స్థాయి 108 ఉద్యోగులకు అవార్డు ప్రధా నం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ వంశీధర్‌రెడ్డి, పైలట్ హబీబ్‌లు ఉత్తమమైన సేవలందించి అవార్డులకు ఎంపిక య్యారు. అవార్డులకు ఎంపికైన వీరిద్దరికీ జీవీకే ఈఎంఆర్ఐ తెలంగాణ హెడ్ సీవోవో ఖలీద్, డైరెక్టర్ వెంకటేశంలు అవార్డులను అందజేశారు